టీచింగ్ లెర్నింగ్ విధానంలో మార్పులను అందిపుచ్చుకోవాలి

● కృష్ణయూనివర్సిటీ మాజీ వీసీ వెంకటయ్య ● ఎంజీయూలో విద్యాసదస్సు

సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్

రామగిరి, అక్టోబర్ 3: మారుతున్న కాలానికి అనుగుణంగా టీచింగ్ లెర్నింగ్ విధానంలో వచ్చే మార్పులను అందిపుచ్చుకోవాలని ఏపీలో కృష్ణ యూనివర్సిటీ మాజీ వీసీ వి.వెంకయ్య సూచించారు. నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీం అండ్ పాలసీస్, ఎంజీయూ సంయుక్తంగా గురువారం 'ఫెసిలిటింగ్ క్వాలటీ అండ్ ఎక్సలెన్స్ ఇన్ హైయ్యారు ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్స్– ఏ అండ్ ఏ బై న్యాక్' అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యావ్యవస్థలో గతంలో కంటే కొత్త విద్యా విధానానికి అనుగుణంగా సమూలమైన మార్పులు వచ్చాయన్నారు. ఇంజినీరింగ్ విద్యలో లక్షమంది కోర్సు పూర్తి చేసి బయటికి వస్తే 25 శాతం మాత్రమే ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓయూ మాజీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ లక్ష్మీపతిరావు, సీఆర్ఐఎస్‌పీ రాష్ట్ర ప్రతినిధి కె.రమ, టాస్క్ ప్రతినిధులు రాఘవేంద్ర, ఆర్. సుంకిరెడ్డి పలు అంశాలపై వివరించారు. ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న విద్యా కోర్సులను చదువాలని కోరారు. ఎంజీయూ ఐక్యూఏసీ డైరెక్టర్ మిర్యాల రమేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఓఎస్‌డీ ప్రొ॥ అంజిరెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి వై.ప్రశాంతి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ, కామర్స్ అండ్ బిజినెస్‌మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ మారం వెంకటరమణారెడ్డి, ఆడిట్‌సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ సురేశ్‌రెడ్డి, నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి, డిగ్రీ, బీఈడీ, ఎంఈడీ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చౌగోని రజిత

నకిరేకల్, అక్టోబర్ 3 : నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజితా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ వైర్మన్ ఎన్నిక కోసం ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. నల్లగొండ ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా మొత్తం 17 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. చైర్‌పర్సన్ పదవి కోసం 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజితా శ్రీనివాస్ పేరును 1వ వార్డు కౌన్సిలర్ కందాల భిక్షంరెడ్డి ప్రతిపాదించగా 16వ వార్డు కౌన్సిలర్ గర్షకోటి సైదులు బలపర్చారు. వేరేవారెవరూ పోటీ చేయక పోవడంతో చౌగోని రజితాశ్రీనివాస్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం ఆమెకు నియామక పత్రం అందించి చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి, కౌన్సిలర్లు దైద స్వప్న, గాజుల సుకన్య, చౌగోని అఖిల, పన్నాల పావని, మట్టిపల్లి కవిత, యాసారపు లక్ష్మి, చింతా స్వాతి, చౌగోని రాములమ్మ, పోతుల సునీత, గడ్డం స్వామి, రాచకొండ సునీల్, బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటుంది బీఆర్ఎస్ పార్టీ

● మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

కార్యకర్త కుటుంబానికి చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 3 : బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మండలంలోని నెల్లిక్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెంచువానితండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సావిటి బాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడికి పార్టీ అందించిన ప్రమాదబీమా కింద రూ.2లక్షల మంజూరు కాగా గురువారం మాజీ ఎమ్మెల్యే అతడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు చెక్కు అందించారు. అనంతరం గ్రామానికి చెందిన పలు కుటుంబాలను, కార్యకర్తలను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండధ్యక్షుడు పిడిగం నాగయ్య, నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు, పెద్దిరాజు, కార్తీక్, రమేశ్‌నాయక్, పాండునాయక్, మల్లి ఖార్జున్, మేకపోతుల చంద్రయ్య, మొగిలయ్య, బుర్రి శ్రీను, ఇద్ది రాములు, మోహన్, చందర్, బానురాథోడ్, మంద శ్రీను, కాశయ్య, రామకృష్ణ, నర్సింగ్ శ్రీను, జనార్దన్, రావుల శ్రీను, బుర్రి రామయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

● హాజరైన 598 మంది అభ్యర్థులు

రామగిరి, అక్టోబర్ 3: డీఎస్సీ 2024లో ర్యాంకు సాధించి 1:3లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన గురువారం రెండవ రోజు కొనసాగింది. ఎస్‌జీటీతో పాటు స్కూల్ అసిస్టెంట్, ఎల్‌పీ, పీఈటీ అభ్యర్థుల ధ్రువపత్రాలను సైతం పరిశీలించారు. ఎస్‌జీటీ అభ్యర్థులకు 12 కౌంటర్లు, ఎస్ఏ, ఎల్‌పీ, పీఈటీలకు ఒక్కో కౌంటర్ చొప్పున ఏర్పాశారు. చేసి డీఈఓ భిక్షపతి స్వయంగా పర్యవేక్షించారు. రెండో రోజు ఎస్‌జీటీ కేటగిరిలో 543, ఎస్ఏ తెలుగు 20, హిందీ 6, ఉర్దూ 2, ఇంగ్లిశ్ 23, గణితం 16, ఫిజిక్స్ 3, బయోసైన్స్ 30, సోషల్ 41, ఎస్ఏ పీడీ 4, ఎల్‌పీ తెలుగు 19, హిందీ 9, ఉర్దూ 2, పీఈటీ 10 మంది మొత్తం 728 మంది అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. వర్షం నేపథ్యంలో డైట్ ప్రాంతంలో సాయంత్రం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాంతో అధికారులు సెల్‌ఫోన్స్ వెలుగులోనే ధ్రువపత్రాలు పరిశీలించారు.

నేడు, రేపు తప్పక హాజరు కావాలి : డీఈఓ

ఇప్పటి వరకు ఎస్‌జీటీ, ఎస్ఏ, ఎల్‌పీ, పీఈటీ విభాగాల్లో 1:3కి ఎంపికై సర్టిఫికెట్ పరిశీలనకు రాని అభ్యర్థులంతా ఈ నెల 4, 5 తేదీల్లో హాజరై సర్టిఫికెట్ల పరిశీలన చేసుకోవాలని డీఈఓ భిక్షపతి తెలిపారు. గురువారం నాటికి 728మంది హాజరవగా ఇంకా 766 మంది ఆయా కేటగిరిలో హాజరుకావాల్సి ఉందని పేర్కొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that my client **Smt. Beemari Shobha and others,** had a Suit for Partition vide **O.S. No.360 of 2021, on the file of Principal Junior Civil Judge, Bhongiri, Yadadri Bhongir District,** in respect of land admeasuring Ac.0-27 Guntas in Survey No.108/Part, Ac.0-30 Guntas in Survey No.137/Part, Ac.0-27½ Guntas in Survey No.138/Part, Ac.1-13 Guntas in Survey No.142/part, totally admeasuring Ac.3-13 Guntas situated at **Ramalingampally Village, Bommalaramaram Mandal, Yadadri Bhongir District.** That third party is trying to alienate the above property, if any person purchase the above property has to face the legal consequences during the lis pendency.

Sd/- **K. YADAGIRI RAO,**
Advocate,
207 & 208, Aditya Towers,
Vinayak Nagar, Neredmet,
Secunderabad – 500056.

PUBLIC NOTICE

The General Public is hereby informed that My Client ETIKALA SWATHI intending to purchase one open Plot bearing No. 5 of PHASE-I in Sy.Nos. 530/2, 531/2, 538/2, 539/2 and 540/2, total admg. 601 Sq.yards or equivalent to 502.436 Sq.meters of **"FORTUNE HIGHWAY-I",** situated at Rev Village RAIGIR (UNDER G.P.JAMMAPUR) BHONGIR MANDAL, YADADRI BHUVANAGIRI DISTRICT (YTDA Lr.No. 6/15/YTDA/Layouts/2015), Dated 07-12-2015 and Notification No. YTDA/TP/6/2015, Dt: 17-08-2015.

BOUNDED AS FOLLOWS: NORTH: Plot No. 4 , SOUTH: Plot No. 6, EAST: 30' wide Road, WEST: Proposed 200' wide Road from its Lawful Owner ANNE USHARANI, W/o. ANNE PRABHAKAR RAO, R/o. Srinivasa Nagar, Kodada, present Suryapet, Telangana. Anybody having any Claims Right, Title, Interest or Demand Regarding the said Open Plot shall approach with Relevant Document within 10 Days, otherwise the Property will be Registered and No Claim will entertained thereafter.

MAHESHKUMAR CHUKKALA, VEDANATHAM HEMANTHA SAIKUMAR, Advcoates
Office: # 3-11-473/1, 1st Floor,
Shiva Mahindra Nilayam,
Shiva Ganga Colony, L.B.Nagar,
Ranga Reddy District-500 074,
E-mail Id:
maheshkumar.chukkala@gmail.com,
Cell No. 9848205159, 8328489412.

కురుమర్తిలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

కట్టంగూర్, అక్టోబర్ 3 : గౌడ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కురుమర్తి రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని గురువారం సంఘం నాయకుడు సోమగాని శంకర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం గౌడ సంఘం నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు యర్కల సత్తయ్య, యర్కల శ్రీనివాస్‌గౌడ్, ఐతగోని రాములు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో మిర్యాలగూడ విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడటౌన్, అక్టోబర్3: యంగ్ ఇన్నాయిస్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ వారు ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో పట్టణానికి చెందిన విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు డ్రాయింగ్ ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్ తెలిపారు. వివిధ కేటగిరీల్లో పలువురు విద్యార్థులు జ్యూరీ అవార్డులు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు.

డిజిటల్ కార్డు సర్వేకు ప్రజలు సహకరించాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



37వ వార్డులో డిజిటల్ కార్డు సర్వేను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 3 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ సర్వేకు ప్రజలు సహకరించి సమాచారం అందించాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. పట్టణంలోన 37వ వార్డులో గురువారం ఆమె డిజిటల్ కార్డు సర్వేను ఆర్డీఓ వేణు మాధవరావుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వేణు మాధవరావు మాట్లాడుతూ ఈ సర్వేలో గృహ యజమానులు తమ కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్‌కార్డు, వయసు, ఫోన్ నంబర్ ఇచ్చి ఫొటో దిగాలన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే డిజిటల్ కార్డు ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. వార్డు కౌన్సిలర్ భైరు శైలేందర్, తాసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, ఆర్ఐ శ్రీధర్, ఎండీ గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఇండ్ల మనోజ్, ఖదీర్, మెప్మా టీఎంసీ శ్వేత, సీఓలు, ఆర్పీలు పాల్గొన్నారు.

కుటుంబాల వివరాలు పక్కాగా నమోదు చేయాలి : అదనపు కలెక్టర్

కోదాడ : డిజిటల్ సర్వేలో కుటుంబాల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సర్వే సిబ్బందికి సూచించారు. పైలట్ ప్రాజెక్టు కింద కోదాడ మున్సిపాలిటీ 30 వార్డులో చేపట్టిన సర్వేను ఆమె గురువారం పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మేనేజర్ రాబిన్, సిబ్బంది, రాజయ్య, రంగాచారి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణంలోని 4వ వార్డులో గురువారం డిజిటల్ సర్వేను ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సర్వే సిబ్బంది కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. డీటీ నాగేందర్ , కౌన్సిలర్ నాగేశ్వర్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రావిపహాడ్‌లో..

పాలకవీడు : మండలంలోని రావిపహాడ్‌లో గురువారం డిజిటల్ సర్వేను ఆర్‌డీఓ శ్రీనివాసులు ప్రారంభించారు. గ్రామంలో ఐదురోజుల పాటు ఇద్దరు సభ్యులు గల ఐదు ప్రత్యేక బృందాలు సర్వే నిర్వహిస్తారని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి శంకర్, ఎంపీడీఓ లక్ష్మి, ఇన్‌చార్జి తాసీల్దార్ కమలాకర్, ఎంపీఓ వీరయ్య పాల్గొన్నారు.

పాలకవీడు : రావిపహాడ్‌లో డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

తిరుమలగిరి 9వ వార్డులో డిజిటల్ సర్వే వివరాలు సేకరిస్తున్న అధికారులు

డిజిటల్ సర్వే సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో డిజిటల్ సర్వేను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లను అప్పగించాలి



కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లతకు వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ, అక్టోబర్ 3 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసిందని, ఆ ఇండ్లను తక్షణమే అప్పగించాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే నయీమ్ కోరారు. ఈ మేరకు స్థానిక ఆర్డీఓ కార్యాలయానికి వచ్చిన అదనపు కలెక్టర్ బీఎస్ లతకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్లను అన్ని వసతులు కల్పించి అందజేయాలన్నారు. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్ట పరిహారాన్ని బాధితులకు ఇప్పటివరకు అందించలేదని, పరిహారం చెల్లించడంలో కొందరు ప్రజాప్రతినిధులు వివక్ష చూపారని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు మజాహర అబ్బు, బచ్చలకూరి నాగరాజు, కర్ల సుందర్రావు, నర్సయ్య, రాజేశ్, చలిగంటి వెంకట్ ఉన్నారు.

వర్షానికి నేలకొరిగిన పంటలు

ఈదురుగాలులతో అన్నదాతకు తీవ్ర నష్టం

అనంతగిరి : వర్షానికి నేలవాలిన పంటను చూపిస్తున్న రైతు నరేశ్

అనంతగిరి/నడిగూడెం/తుంగతుర్తి, అక్టోబరు 3 : జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం రాత్రి ఈదురుగాలులతో కురిసిన వర్షానికి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి పంట నేలకొరిగింది. అక్కడక్కడ చెట్లు కూలాయి. అనంతగిరి మండలంలో వందల ఎకరాల్లో వరి పంట నేలపాలైంది. శాంతినగర్‌లో నరేశ్ అనే రైతుకు చెందిన ఒకటిన్నర ఎకరం, వాడకొప్పుల లింగయ్యకు చెందిన ఏడెకరాలు, వాడకొప్పుల రాంబాబు ఒక ఎకరం, వాడకొప్పుల ఉపేందర్ ఒకటిన్నర ఎకరాల వరి పంట దెబ్బతిన్నది. నడిగూడెంలో మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఈదురుగాలుల వర్షానికి పంటలు నేలవాలాయి. తుంగతుర్తి మండలంలోనూ వర్షానికి వరి పొలాలు దెబ్బతిన్నాయి. మండల కేంద్రానికి చెందిన తడకమల్ల సైదులు, భయ్య వెంకన్నకు చెందిన ఆరెకరాల వరి పంట నేలకొరిగింది. మరో పది రోజుల్లో పొలాలు కోద్దామనుకున్న సమయంలో పంట నేలవాలడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మొన్న వరదలతో పంటలు పాడైపోగా, ఎడమ కాల్వకు గండి పడిన సమయంలో నీళ్లు అందక కొన్ని పంటలు ఎండిపోయాయి. ఇప్పుడు వర్షం, ఈదురుగాలుకు మరికొన్ని పంటలు దెబ్బతిన్నాయి. దీంతో అన్నదాతలకు కష్టాలే మిగులుతున్నాయి. నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందజేయాలని రైతులు వేడుకుంటున్నారు.

తుంగతుర్తిలో దెబ్బతిన్న వరి పంటలో రైతు

రైతుల మృతికి కారణమైన మంత్రి అజయ్‌మిశ్రాను శిక్షించక పోవడం దుర్మార్గం

● సూర్యాపేటలో రైతు సంఘాల నిరసన

సూర్యాపేట కొత్తబస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘాల నాయకులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 3 : ఉత్తరప్రదేశ్‌లోని లక్కింపూర్ కేరిలో 2021లో రైతులపైకి కాన్వాయ్ ఎక్కించి నలుగురు రైతులను, ఒక జర్నలిస్టును చంపిన కేంద్రమంత్రి అజయ్ మిశ్రాను శిక్షించకపోవడం దుర్మార్గమని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, సీపీఐ నాయకులు బూర వెంకటేశ్వర్లు, టీపీఎఫ్ జిల్లా కన్వీనర్ గుంజలూరు కోటయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శకర్, ఏఐటీయూసీ దంతా ల రాంబాబు అన్నారు. ఎస్‌కేఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర మంత్రి ఘాతుకానికి పాల్పడి మూడేండ్లు అయిన సందర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, గజ్జల మల్లారెడ్డి, ప్రవీణ్, బానాల వినోద్‌రెడ్డి, బొల్క పవన్, మందడి శ్రీధర్, వీరబోయిన లింగయ్య పాల్గొన్నారు.

చిల్పకుంట్లలో..

నూతనకల్ : లక్కింపూర్ కేరి ఘటనపై మండల పరిధిలోని చిల్పకుంట్లలో కొవ్వొత్తులతో రైతు సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్‌రెడ్డి, సంఘం నాయకులు కూసు సైదులు, బొజ్జ శ్రీను, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, సామ సురేందర్ రెడ్డి, సామ వెంకటరెడ్డి, వెంకన్న, రాంబాబు, లింగయ్య, భిక్షం, మల్లయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : లకింపూర్ కేరి ఉద్యమంలో మరణించిన రైతు కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని గురువారం కిసాన్ మోర్చా నాయకులు హుజూర్‌నగర్‌లో కొవ్వొత్తులను వెలిగించి నివాళులర్పించారు. కిసాన్ మోర్చా నాయకులు పల్లె వెంకట్‌రెడ్డి, కంబాల శ్రీనివాస్, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, సైదులు, జడ శ్రీనివాస్, శ్రీలం శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలి : ఎంపీడీఓ

తుంగతుర్తి, అక్టోబర్ 3 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025–26 ఆర్థిక సంవత్సరానికి గానూ చేపట్టనున్న పనులను వినియోగించుకోవాలని ఎంపీడీఓ శేషు కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉపాధిహామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, నిర్దేశించిన గ్రామాల్లో యాక్షన్ ప్లాన్, 100రోజుల ప్రణాళిక, లేబర్ బడ్జెట్, అభివృద్ధి పనులు గుర్తించాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 2 నుంచి నవంబర్ 30వరకు ఉపాధి హామీ బృందాలు పర్యటిస్తారని, ఆయా గ్రామాల్లోని రైతులు ఉపాధి హామీ పనుల కోసం జాబ్‌కార్డును తీసుకొని నిర్వహించే గ్రామ సభల్లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

మంత్రి కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్

నేరేడుచర్ల, అక్టోబర్ 3 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నేరేడుచర్ల మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక అనవసరమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. పూట కొక పార్టీ మారే వారు, పదవి లేకపోతే ఉండలేని వారు ప్రజల్లో ఏదో గుర్తింపు కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

మంత్రాల నెపంతో వ్యక్తిపై దాడి

తిరుమలగిరి, అక్టోబర్ 3 : మంత్రాల నెపంతో వ్యక్తిపై దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన పీట్ల పరశురాములు ఇంట్లో పూజలు చేసుకొని బహిర్భూమికి వెళ్లి వస్తుండగా అదే కాలనీకి చెందిన వేముల యాదమ్మ, రాములు, శంకర్, రాజు కలిసి అతన్ని స్తంభానికి కట్టి దాడి చేశారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించటంతో ఎస్ఐ సురేశ్ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్న కాలంలో మూఢ నమ్మకాలను నమ్మొద్దని, బీసీ కాలనీలో మూఢ నమ్మకాలపై కళాజాత ప్రదర్శన నిర్వహిస్తామని ఎస్ఐ తెలిపారు.

5న వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

మేళ్లచెర్వు, అక్టోబర్ 3 : మండలంలోని రేవూరు వేణుగోపాల స్వామి ఆలయ నూతన కమిటీ ఈనెల 5న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు ఆలయ కమిటీ సభ్యులుగా గాయం రాజజేఖర్ రెడ్డి, జంగల ఉషయ్య, పొట్టు లక్ష్మీనర్సయ్య, హనుమంతరావు, వరప్రసాద్, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా వేదాంతం వరప్రసాద్ నియమితులయ్యారని పేర్కొన్నారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు

మఠంపల్లి : మండలంలోని గుండ్లపల్లిలో సాగర్ సిమెంట్స్ సహకారంతో రూ.2లక్షల విలువ చేసే వాటర్ ప్లాంట్‌ను గురువారం ఏర్పాటు చేశారు. పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పరిశ్రమ ప్రతినిధి తూడి వెంకటరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గుండా బ్రహ్మారెడ్డి, త్రిపురం వెంకట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెల్లం, పటిక పట్టివేత

హుజూర్‌నగర్, అక్టోబర్ 3 : చింతలపాలెం మండలం కొత్తగూడెం తండాకు చెందిన గుగుతోతు తులసిరాం తన ఆటోలో 280 కిలోల బెల్లం, 10 కిలోల పటిక తరలిస్తుండగా మండలంలోని దొండపాడు సమీపంలో గురువారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అదే మండలం ఎర్రకుంట తండాకు చెందిన ధరావత్ చంటి ద్విచక్ర వాహనంపై 80కిలోల బెల్లం,10 కిలోల పటికను తీసుకెళ్తుండగా పట్టుకొన్నారు. వాహనాలు స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఎస్ఐ దివ్య, సిబ్బంది రుక్మారెడ్డి, జయరాజ్, నవీన్, నాగమణి పాల్గొన్నారు.

రాములమ్మ మృతికి నల్లమోతు సిద్ధార్థ సంతాపం

మిర్యాలగూడ, అక్టోబర్ 3: పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన కొనుగోటి రాములమ్మ గురువారం మృతి చెందారు. బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ వారి ఇంటికి వెళ్లి రాములమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ధాన్యం కొనుగోళ్లలో తప్పలు జరుగొద్దు

● దొడ్డు, సన్నరకానికి వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 3 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పులు జరిగితే శిక్ష తప్పదని, అందరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం దొడ్డు రకం, సన్న రకం ధాన్యానికి వేర్వేరుగా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 206 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని తెల